క్లుప్తంగా

ఉన్నత విద్యపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్ రామకృష్ణ

అరకులోయ రూరల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మహిళ డిగ్రీ కాలేజీ అధ్యాపకులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మహిళ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ సీహెచ్.రామకృష్ణ మాట్లాడుతూ ఉన్నత విద్యాభ్యాసంపై విద్యార్థులు దృష్టి సారించాలన్నారు. ఉన్నత విద్యతో మెరుగైన ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. వివిధ డిగ్రీ కోర్సులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పద్మలత, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి



మాట్లాడుతున్న ఈవోపీఆర్‌డీ శ్రీనివాస్

చింతపల్లి: ప్రభుత్వ ఆదేశాల మెరకు పీవీటీజీల స్థితిగతులపై సర్వే త్వరగా పూర్తి చేయాలని ఈవోపీఆర్‌డీ శ్రీనివాస్ ఆదేశించారు. మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత అధ్యక్షతన సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పీవీటీజీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించిన నేపథ్యంలో, వారి జనాభా జీవన స్థితిగతులపై సమగ్ర సర్వే చేసి నివేదిక సకాలంలో ఇవ్వాలని ఆయన కోరారు. సర్వే నిర్వాహణ పట్ల నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.

60 మందికి కంటి పరీక్షలు



కంటి పరీక్షలు చేయించుకుంటున్న జెడ్పీటీసీ సభ్యుడు బాలాజీబాబు

మారేడుమిల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బుధవారం అలోక విజన్ ప్రోగ్రాం, సాంఘిక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీపీ సార్ల లలితకుమారి, జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీబాబు శిబిరాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలోక విజన్ చేస్తున్న సేవలను కొనియాడారు. శిబిరంలో 60 మందికి కంటి పరీక్షలు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు.నాగరాజు, రాజ్‌కుమార్, గాంధీబాబు, అనిల్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రుణాలు సక్రమంగా చెల్లించాలి



మాట్లాడుతున్న ఎంఎంఎస్ అధ్యక్షురాలు పావని

గంగవరం: పొదుపు సంఘ సభ్యులు తీసుకున్న రుణాలను సక్రమంగా, సకాలంలో చెల్లించాలని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శారపు పావని అన్నారు. గ్రామ సమాఖ్య నాయకురాలు కె.రమణమ్మ ఆధ్వర్యంలో బుధవారం పొదుపు సంఘ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎంఎస్ అధ్యక్షురాలు పావని, సర్పంచ్ కలుముల అక్కమ్మ మాట్లాడుతూ పొదుపు పాటిస్తే కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయన్నారు. సంఘ సభ్యులు తీసుకున్న రుణాలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. పలు ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు. వైఎస్సార్ పొదుపు సంఘం అధ్యక్షరాలు కృష్ణవేణి, సీసీ విజయలక్ష్మి పాల్గొన్నారు.

నేడు మరిడిమాంబ జాతర

అనకాపల్లిటౌన్ : స్థానిక విజయరామరాజుపేటలో మరిడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేసింది. ఆ రోజు ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభి షేకాలు జరగనున్నాయి. అమ్మవారి ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశాలుండటంతో ముందస్తు ఏర్పాట్లు చేసినట్టు ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

సిరులు కురిపిస్తున్న పసుపు



నాణ్యమైన పసుపు

- ఆశాజనకంగా పంట దిగుబడి
- గిట్టుబాటు ధరతో రైతుల హర్షం



పసుపు కొమ్ములను సేకరిస్తున్న గిరిజనులు

ముంచంగిపుట్టు: మన్యం పసుపునకు దేశ, విదేశాల్లో మంచి డిమాండ్ ఉంది. దీంతో గిరిజన రైతులు ప్రతి ఏటా పసుపు సాగు విస్తీర్ణం పెంచుకుంటూ పోతున్నారు. దీనికి తోడు ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం పంటలకు పెట్టుబడిగా రైతు భరోసా సొమ్ము అందించడం గిరిజన రైతులు పసుపు పంటపై పూర్తిగా దృష్టి సారించారు. గతంలో కంటే సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచారు.ప్రస్తుతం పసుపు పంటను నేల నుంచి గిరిజన రైతులు సేకరించే పనిలో బిజీబిజీగా ఉన్నారు. పంట దిగుబడి సైతం ఈ ఏడాది బాగుందని గిరిజన రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం వారపు సంతల్లో పసుపు ధర బాగుంది. గత ఏడాది కిలో పసుపు కోమ్ములు రూ.70 నుంచి రూ.95 వరకు ఉంటే ఈ ఏడాది రూ.80 నుంచి రూ.100 వరకు పలుకుతుంది. రానున్న రోజుల్లో మరింతగా పసుపు కోమ్ముల ధర పెరిగే ఆస్కారం ఉందని గిరిజన రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వారపు సంతల్లో పసుపు కోనుగోలు సైతం జోరుగా జరుగుతుంది. మైదాన ప్రాంతాల వ్యాపారులు నాణ్యమైన పసుపు గిరిజన వారపు సంతల్లో లభ్యమవ్వడంతో అధికంగా కొనుగోలు చేస్తున్నారు. దీంతో గిరిజన ప్రాంత పసుపునకు డిమాండ్ నెలకొంది. పసుపు పంట చేతికి అందడంతో సంతల్లో పసుపు వ్యాపారం ప్రస్తుతం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది.రానున్న రోజులుల్లో పసుపు ధర మరింత పెరిగే ఆస్కారం ఉందని రైతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

లాభసాటి ధర

గతంతో పోలీస్తే పసుపుకు మంచి ధర లభిస్తుంది.కిలో 100 రూపాయలకు వరకు కొనుగోలు చేస్తూ ఉండడంతో సంతోషంగా ఉంది. రానున్న రోజుల్లో పసుపునకు ధర మరింత పెరిగే ఆస్కారం ఉంది. పంట దిగుబడి బాగుండడంతో పాటు ధర లాభసాటిగా ఉండడంతో పసుపు పంట ఈ ఏడాది ఆర్థికంగా మమ్మల్ని ఆదుకుంది. మైదాన ప్రాంతా వ్యాపారులు గిరిజన ప్రాంత వారపు సంతలకు వచ్చి పసుపును అధికంగా కొనుగోలు చేస్తున్నారు.

– ఎస్.రామారావు, నర్సిపుట్టు గ్రామం, ముంచంగిపుట్టు మండలం

ఘనంగా అమ్మవారి సంబరాలు

రాజవొమ్మంగి: మండలంలోని కిర్రాబు గ్రామంలో వెలసిన దుర్గమ్మ అమ్మవారి సంబరాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఘటాలను గ్రామంలో ఊరేగించారు. మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. పూజా కార్యక్రమాల్లో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి భక్తులతో కలిసి పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నట్టు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.



ఘటాల ఊరేగింపులో ఎంపీపీ వెంకటలక్ష్మి, భక్తులు

తలశిల రఘురామ్‌కు పరామర్శ



భార్య మృతితో విషాదంలో ఉన్న ఎమ్మెల్సీ తలశిల రఘురామ్‌ను రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి సంతాపం బుధవారం కలిసి పరామర్శించారు. విజయవాడలోని ఆయన స్వగృహంలో తలశిల స్వర్ణకుమారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఎల్లవరం సొసైటీ అధ్యక్షులు తోట రాజేశ్వరరావు ఉన్నారు.

– రంపచోడవరం

నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

ముంచంగిపుట్టు: మండలంలోని వనుగుమ్మ పంచాయతీ కేంద్రంలోని ఎంపీయూపీ పాఠశాలను వైస్ ఎంపీపీ భాగ్యవతి బుధవారం సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూను పరిశీలించి విద్యార్థులకు భోజనం వడ్డించారు.అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాని, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. తల్లిదండ్రులు సైతం పిల్లలకు నిరంతరం ప్రోత్సాహం అందించాలన్నారు.విద్యా కమిటీ చైర్మన్ సిద్ధేశ్వరరావు,హెచ్ఎం సావిత్రి, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న వైస్ ఎంపీపీ భాగ్యవతి

పేదలకు దుస్తుల పంపిణీ



దుస్తులు అందజేస్తున్న చేస్తున్న రామ్‌ప్రసాద్

చింతపల్లిరూరల్: మండంలోని పలు గ్రామాల్లో బుధవారం పాస్టర్ జోసఫ్ ఆధ్వర్యంలో పేదలకు రగ్గులు, చీరలు, దుస్తులు పంపిణీ చేశారు. హైదరాబాద్‌కి చెందిన డాక్టర్ దినకరణ్ ఆర్థిక సహాయంతో కోమ్మంగి, ఈదులబంద, ఉబపోలం, సిరిబాల గ్రామాల్లో సుమారు 170 మందికి రగ్గులు, చీరలు అందజేశారు.కార్యక్రమంలో చల్లంగి రామ్‌ప్రసాద్, గౌతమి, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం



జి.మాడుగులలో అవగాహన ర్యాలీలో పాల్గొన్న వైద్యాధికారి సోముదొర, సర్పంచ్ కొండబాబు



వంచంగిలో సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

జి.మాడుగుల: గెమ్మెలి పంచాయతీ కేంద్రంలో సైకిల్ ఫర్ హెల్త్ కార్యక్రమంపై బుధవారం అవగాహన కల్పించారు. గెమ్మెలి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఆర్.సొముదొర, సర్పంచ్ సీదరి కొండబాబు మాట్లాడుతూ వ్యాయామంతోనే ఆరోగ్యం చేకూరుతుందన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలన్నారు. సైక్లింగ్ వలన కండరాలు బలపడడంతో పాటు శరీర బరువు తగ్గేందుకు సహకరిస్తుందన్నారు. హెచ్‌వీ ఈశ్వరమ్మ, హెచ్‌ఎస్ సత్యనారాయణ, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మీపతిరాజు, ల్యాబ్ టెక్నీషియన్ ప్రసాద్, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: ఆయుష్మాన్ భారత్, నేషనల్ హెల్త్ మిషన్ కార్యక్రమాల్లో భాగంగా లోతట్టు గ్రామం వంచంగిలో బుధవారం వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సైక్లింగ్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. నేషనల్ డీ వర్మింగ్, వరల్డ్ క్యాన్సర్ డే కార్యక్రమాలపై ప్లకార్డులు చేతపట్టి అవగాహన కల్పించారు. సర్పంచ్ కూంద్రు కాంతం, వైస్ సర్పంచ్ కొర్రాబు పద్మ, పంచాయతీ ఇన్‌చార్జ్ అర్జున్, ఎంఎల్‌హెచ్‌పీ సరస్వతి, ఏఎన్‌ఎంకరత్నం, ఆశ కార్యకర్తలు , గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న మండల కన్వీనర్ సంపత్‌కుమార్, నాయకులు

అరకులోయ రూరల్: మండలంలోని సుంకరమెట్ట పంచాయతీలో కినంగూడ, దండబాబు గ్రామాల్లో మండల పార్టీ కన్వీనర్ పట్టాసి సంపత్‌కుమార్ బుధవారం పర్యటించారు. గ్రామస్తులకు నవరత్న పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు గ్రామాల్లో పర్యటించి, సంక్షేమ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. అర్హులందరికీ పథకాలు అందేలా చూస్తున్నామన్నారు. పార్టీ మరింత బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలతో కలిసి పనిచేస్తున్నామన్నారు. నాయకులు రఘనాథ్, నర్సింగ్, నాగేశ్వరరావు, సచివాలయం కన్వీనర్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ప్రాక్టీస్ పిరియడ్ నిర్వహించాలి

నక్కపల్లి : సమగ్ర శిక్ష అభయాన్ అమరావతి, ఎస్‌సీఆర్‌ఈటీ వారి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న లిప్(లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం) అమలు తీరును పరిశీలించేందుకు ముగ్గురు సభ్యులు గల రాష్ట్ర బృందం బుధవారం నక్కపల్లి బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించింది. ఈ బృందంలో సభ్యులైన డైట్ లెక్చరర్ జీజీఎస్ నాగేశ్వరరావు, నాగలక్ష్మి , డేవిడ్ రాజులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు టీచింగ్ పిరియడ్‌తోపాటు ప్రాక్టీస్ పిరియడ్‌ను కూడా నిర్వహిస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఈనెల 14నుంచి 16వ తేదీ వరకు మూడు రోజుల పాటు ప్రాథమిక, ప్రాథమికోన్నత, జడ్పీ ఉన్నత పాఠశాలల్లో లిప్ కార్యక్రమంపై పరిశీలన చేస్తున్నామన్నారు. విద్యార్థుల అభ్యసనా స్థాయిని పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా నోడల్ అధికారి ఆర్.వి.గిరి, ఎంఈవో డీవీడీ ప్రసాద్ పాల్గొన్నారు.



నక్కపల్లి బాలికల పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న బృంద సభ్యులు

సచివాలయ కన్వీనర్లకు సన్మానం

దుంబ్రిగుడ: మండలంలోని అరకు సంతబయలు గ్రామంలో ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు చట్టారి జానకమ్మ, సర్పంచ్ శారద బుధవారం పర్యటించారు. స్థానిక గ్రామ సచివాలయాన్ని సందర్శించి, నూతనంగా నియామకమైన కన్వీనర్లను పరిచయం చేసుకున్నారు. అనంతరం కన్వీనర్లను ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు గ్రామ సచివాలయాలను సందర్శించి, కన్వీనర్లను సత్కరిస్తున్నట్టు చెప్పారు. గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని, అర్హులందరికీ పథకాలు అందేలా చూడాలన్నారు. నాయకులు రామ్మూర్తి, సచివాయ మండల కన్వీనర్ గణపతి, నాయకులు సింహాచలం, కృష్ణారావు, మాజీ జెడ్పీటీసీ శ్రీరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి.బి.సొర్రు, మల్లేష్, పంచాయతీ కార్యదర్శి జీవన్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామ సచివాలయ కన్వీనర్లను సన్మానిస్తున్న ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ

పాఠశాలల్లో ఎంఈవో తనిఖీలు



టేకులవీధి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో రికార్డులు తనిఖీ చేస్తున్న ఎంఈవో మల్లేశ్వరరావు

గంగవరం: మండలంలోని కొత్తాడ, టేకులవీధి గ్రామాల్లోని పాఠశాలలను ఎంఈవో మల్లేశ్వరరావు బుధవారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ఫేషియల్ యాప్ ద్వారా ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరు నమోదు చేయాలని ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి బోధన, భోజన సదుపాయం తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎల్‌ఈపీ, విద్యా ప్రగతిని ఆయన పరిశీలించారు. ఇందులో భాగంగా టేకులవీధి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో 8వ, 10 తరగతులను ఆయన సందర్శించారు. 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ట్యాబ్‌ల వినియోగంపై అవగాహన కల్పించారు. హెచ్‌ఎంలు అప్పలనాయుడు, బాబూరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట పూజలో పాల్గొన్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

పెదబయలు: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని అడుగులపుట్టు ఘాట్‌రోడ్డులోని ఆంజనేయ స్వామి ఆలయంలో పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని, దీంతో మనస్సుకు ప్రశాంతత లభిస్తోందన్నారు. ఆలయం ప్రాంగణంలో తాగునీటి సదుపాయం కల్పించాలని కమిటీ సభ్యులు, భక్తులు ఎమ్మెల్యేను కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పాల్గుణ మాట్లాడుతూ గుడి ఆవరణలో బోర్లు ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. దీంతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ ఆలయంలో తాగునీటి సమస్యపై గతంలో అనేక మంది ప్రజాప్రతినిధులను కోరినా ఫలితం లేకుండా పోయిందన్నారు. అయితే ఎమ్మెల్యే పాల్గుణ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి బోరు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు సూరయ్య, సింహాచలం, సర్పంచ్ రవిశంకర్, కృష్ణారావు. గున్నమ్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు.

పశువులకు వ్యాక్సినేషన్

దుంబ్రిగుడ: మండలంలోని సొవ్వ పంచాయతీ కమలబంధ, సాగేరివలస, దేముడువలస, మాలింగవలస, ఒడియవలస, మాలివలస, కరకవలస, కొరంజిగుడ, అమలగుడ తదితర గ్రామాల్లో బుధవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి గౌతమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో 2,124 మేకలు, గొర్రెలకు పీపీఆర్ వ్యాక్సిన్ వేశారు. పశు వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. సర్పంచ్ తాడమి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. త్రినాథరావు, మహేష్, సంజీవ్, మనోజ్, అప్పారావు, అనంతరావు, జానకి, రమేష్, జయరాజు, రాజు, వైఎస్సార్‌సీపీ నాయకుడు సీతారాం తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: పశువులకు వ్యాధులు సోకకుండా సకాలంలో టీకాలు వేయించాలని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని గొందిపాకలు, పెదబరడ గ్రామాల్లో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు వ్యాక్సినేషన్ నిర్వహించారు. కార్యక్రమాన్ని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్ పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ వేసవిలో పశువులకు వ్యాధులు సోకకుండా ముందస్తుగా వ్యాక్సిన్ వేస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చింతపల్లి, జీకేవీధి, కొయ్యూరు మండలాల్లో 1,30,000 మేకలు, గొర్రెలుఉన్నట్టు గుర్తించామన్నారు. ఇప్పటి వరకు 42,000 మేకలు, గోర్రెలకు టీకాలు వేశామన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధన శాఖ సహాయకులు ఎం.వి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



ముసిరి గ్రామంలో గొర్రెకు వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది

సుధాకర్ విజయమే లక్ష్యంగా పనిచేయాలి

పెదబయలు: రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉత్తరాంధ్ర పట్టభద్రుల స్థానం నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్ విజయం లక్ష్యంగా నాయకులు పనిచేయాలని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ కోరారు. పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల్లో నాయకులు విస్తృతంగా ఎమ్మెల్సీ ప్రచారం చేసి సుధాకర్ విజయానికి కృషి చేయాలని కోరారు. ఎంపీటీసీ సభ్యురాలు కొండమ్మ, సర్పంచ్ రవిశంకర్, నాయకులు సూరయ్య, సింహాచలం, కొండలరావు, జయదేవ్, శంకర్‌రావు, పరుశురాం, లక్కు, గ్రామ వలంటీర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



ముంచంగిపుట్టు, పెదబయలు నాయకులతో మాట్లాడుతున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

వసతి గృహం.. నిరుపయోగం

- టీడీపీ హయాంలో హాస్టల్ ఎత్తివేత
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన భవనం
- అపహరణకు గురవుతున్న ఇనుము, కలప సామగ్రి



నిరుపయోగంగా ఉన్న ఎస్సీ బాలికల వసతిగృహం

అడ్డతీగల: అడ్డతీగల శివారు అనిగేరు రోడ్డులో ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహం భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిపోతున్నాయి. 1990లో ఈ భవనాన్ని నిర్మించారు. అప్పటి నుంచి ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకూ అభ్యసించే బాలికల కోసం ఈ వసతి గృహ భవనాలు ఉపయోగపడేవి. ఈ భవనంలో 10 గదులున్నాయి.

అలాగే వసతిగృహం సంక్షేమాధికారి నివాసగృహం, వంటషెడ్ భవనం కూడా అందుబాటులో ఉంది. బాలికలు ఇక్కడ వసతి పొంది స్థానిక పాఠశాలల్లో చదువుకునేవారు. అయితే ఐదేళ్ల క్రితం అప్పటి టీడీపీ ప్రభుత్వం విద్యార్థినుల సంఖ్య తక్కువగా చూపి విలీనం పేరుతో వసతిగృహాన్ని ఎత్తివేశారు. స్థానిక విద్యార్థినులకు తూర్పుగోదావరి జిల్లాలోని బొమ్మూరు ఎస్సీ బాలికల వసతిగృహంలో ప్రవేశాలు కల్పిస్తామని ప్రకటించి వసతి సదుపాయానికి దూరం చేశారు.

దీంతో అడ్డతీగలకు ఎస్సీ బాలికల వసతిగృహం అందుబాటులో లేకుండా పోయింది. అప్పటి నుంచి ఈ భవనం నిరుపయోగంగా మారింది. తుప్పలతో చిట్టడవిని తలపిస్తున్న వసతిగృహం పరిసరాలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. ఆకతాయిలు ఈ భవనాల్లో మద్యపానం, జూదాటకు వినియోగిస్తారంటున్నారు.

భవనంలోని తలుపులు, ద్వారబందాలు, ఇనుప కిటికీలు తదితర సామగ్రి అపహరణకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిరుపయోగంగా ఉన్న ఈ భవనానికి మరమ్మతు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని, ఇక్కడ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని, సామగ్రి దొంగతనం జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చెట్టెక్కిన గుమ్మడికాయలు

దుంబ్రిగుడ: మండలంలోని సాగర పంచాయతీ కేంద్రానికి చెందిన ధర్మరావు అనే వ్యక్తి ఈ ఏడాది గుమ్మడికాయలను సాగు చేశారు. గుమ్మడికాయల దిగుబడి బాగుంది. దీంతో గుమ్మడికాయలను భద్రపరిచేందుకు తన ఇంటి ప్రాంగణంలో ఉన్న చెట్టును ఎంచుకున్నారు. చెట్టు కొమ్మలకు గుమ్మడికాయలను కట్టి వేలాడదీశాడు. ఫలాసాయాన్ని గిరిజనులు ఇలా చెట్లకు కట్టి భద్రపరుచుకుంటారు. చెట్టెక్కిన గుమ్మడికాయలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి.



చెట్టుకు కట్టిన గుమ్మడికాయలు